పరిశ్రమల్లో చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: బ్రాండిక్స్ (అదిస్తాన్)లో ఉన్న అన్ని పరిశ్రమల్లో చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తక్కువ బోనస్ ఇచ్చిన ఎక్నోపాక్ యాజమాన్యంపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాండిక్స్ (అదిస్తాన్)లో పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలు కాంట్రాక్టు, క్యాజువల్, పర్మినెంట్ కార్మికులకు చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని, చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బోనస్ సెజ్, ఫార్మా పరిశ్రమల్లో సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. దీనిపై అధికారులు విచారణ చేసి కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన బోనస్‌ను అన్ని ఫార్మా, బ్రాండిక్స్, సెజ్‌లలో గల పరిశ్రమల్లో ఇవ్వాలని, బోనస్ అడిగిన కార్మికులపై ఎటువంటి వేధింపులు లేకుండా పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలని కోరారు.

మహిషాసుర మర్ధిని దేవీ అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల శ్రీదేవి అమ్మవారి ఆలయంలో సివిల్, ఆర్టీసి, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు 9వ రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధిని దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. శనివారం జరిగే దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.

అడ్డరోడ్డులో ఆపరేషన్ స్వేచ్ఛ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని అడ్డరోడ్డులో ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమం నిర్వహించారు. ఎలమంచిలి సివిల్ జడ్జి ఆదేశాల మేరకు బాల కార్మికుల నిర్మూలనకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

అందులో భాగంగా కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ తదితరుల శాఖ అధికారులు ఆపరేషన్ స్వేచ్ఛ నిర్వహించారు. ఇందులో భాగంగా జీడిపిక్కల పరిశ్రమ హోటల్స్ తనిఖీ చేశారు. బాల కార్మికులు ఎవరైనా పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీడిపిక్కల పరిశ్రమల పూర్తిస్థాయిలో కార్మికులకు నిబంధనల ప్రకారంగా సదుపా యాలు కల్పించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది టి.నూకరాజు, వీఆర్వో నూకరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు 260 దరఖాస్తులు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ, నాతవరం మద్యం షాపులకు 260 టెండర్ల దరఖాస్తులు వచ్చాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.మధు కుమార్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొలుగొండ మండలానికి నాలుగు షాపులకు గాను 130 టెండర్లు దరఖాస్తులు వేసినట్లు తెలిపారు. టెండర్ల దరఖాస్తులకు ఏడు గంటలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయం ముగిసినప్పటికీ ఆఫ్‌లైన్‌లో డీడీలు ఉన్న వ్యక్తులు గొలుగొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వేసుకోవచ్చని సీఐ మధుకుమార్ తెలియజేశారు.

రూ.6.6 కోట్లతో పలు అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో 6.6 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభి స్తారని స్థానిక ఎంపీడీవో సాంబశివరావు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 14న సింగన్న దొరపాలెం, కేజే పురం, ఏ.కోడూరు, రామ యోగి అగ్రహారం, పోతన వలస, కొరువాడ గ్రామాల్లోనూ, 18న పైడంపేట రొంగలి నాయుడు పాలెం, గొందుపాలెం, చౌదువాడ గ్రామాల్లో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆయా గ్రామాల్లో 49 అభివృద్ధి పనులను చేపడతారని, సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు.

18 మద్యం దుకాణాలకు 368 దరఖాస్తులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం కేటాయించిన 18 మద్యం దుకాణాలకు శుక్రవారం రాత్రి 7 గంటల సమయానికి 368 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ జి. శ్రీనివాసు తెలిపారు. పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పాయక రావుపేట మండలంలో 6 మద్యం దుకాణాలకు, నక్కపల్లి మండ లంలో 5 మద్యం దుకాణాలకు, ఎస్.రాయవరం మండలంలో 7 మద్యం దుకాణాలకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఒక్కొక్క దరఖాస్తుదారుడు రూ. 2 లక్షలు డిడి ద్వారా 368 దరఖాస్తులకు రూ. 7.36 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందన్నారు. ఈనెల 14వ తేదీన అనకాపల్లి సత్యవేణి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో లాటరీ ద్వారా మద్యం దుకా ణాలు కేటాయింపు ఉంటుందని తెలిపారు. లాటరీలో మద్యం దుకాణాన్ని కైవసం చేసుకున్న వ్యక్తి రెండేళ్ల కాల పరిమితి ఉంటు ందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మొదటి సంవత్సరం రూ. 65 లక్షలు, రెండవ సంవత్సరం రూ. 71.50 లక్షలు 12 వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి లాటరీలో మద్యం దుకాణం కైవసం చేసుకున్న వ్యక్తులు మద్యం దుకాణాలు నిర్వహిస్తారని తెలిపారు. గతంతో పోలిస్తే పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో ఒక్కొక్క మద్యం దుకాణం పెరిగాయని, ఎస్.రాయవరం మండలంలో మూడు మద్యం దుకాణాలు తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 18 మద్యం దుకాణాలలో కల్లుగీత కార్మికులకు కేటాయింపులు లేవని, వారికి ప్రత్యేకంగా స్టేషన్ పరిధిలో రెండు మద్యం దుకాణాలకు తర్వాత నోటిఫికేషన్ జారీ చేస్తారని తెలిపారు. పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గెజిట్ సీరియల్ నెంబర్ 106 నుండి 123 వరకు దరఖాస్తులు స్వీకరించామని సీఐ జి. శ్రీనివాసు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో 9 మందికి గాయాలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఇటీవల కాలంగా గ్రామాల్లో వీధి కుక్కలు పశువుల పైనే కాకుండా మనుషులపై కూడా దాడి చేస్తున్నాయి. ఆర్వై అగ్రహారంలో కుక్కలు 9 మందిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడ్డారు. ఇందులో ఏడు సంవత్సరాల అబ్బాయి ముఖంపై గాయపరచగా హుటాహుటిన కొత్తవలస ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారందరూ కే.కోటపాడు సీహెచ్‌సీలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం చౌదువాడలో కూడా నలుగురు మహిళలపై దాడి చేయ డంతో వారంతా ఆసుపత్రి పాలయ్యారు. ఎక్కువగా చిన్నపిల్లలు, మహిళలు ఒంటరిగా వెళ్లే సమయంలో కుక్కలు ఈ దాడులకు దిగుతున్నాయి. తక్షణమే పంచాయతీ అధికారులు కుక్కల నిర్మూలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మవారి ఊయల స్తంభాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఎలమంచిలి: మండలంలోని పద్మనాభరాజుపేట గ్రామంలోని నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద స్థానికుల సహకారంతో నిర్మించిన ఊయల స్తంభాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఎడ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామానికి చెందిన జనసేన మండల ప్రధాన కార్యదర్శి శానా నానాజీ పలువురు నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. విజయ కుమార్ ముందుగా అక్కడే ఉన్న దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తరువాత నూతనంగా ఏర్పాటు చేసిన ఊయలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేసి నూకాలమ్మ ఘటాలను ఊయలపై ఉంచి అమ్మవారి ప్రతిమలను ఊయలపై ఉంచారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజలు అమ్మవారి నూతన ఊయలను ఊపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, కూటమి నాయకులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు, గంజి శ్రీను, వూటకూటి సత్తిబాబు, మొగ్గ బాబూరావు, ఎడ్ల నానాజీ, గంజి రమణజోగి పాల్గొన్నారు.

కల్వర్టు తక్షణమే నిర్మించండి : అధికారులకు వినతి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో నక్కపల్లి నుండి రాజయ్యపేట గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రహదారిపై రంధ్రాలు ఏర్పడి మరమ్మతులకు గురవడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయకులు పిక్కి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజయ్యపేట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై రంధ్రాలు ఏర్పడి మరమ్మతులకు గురైందని గతంలో అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేసినప్పటికీ మళ్ళీ రంధ్రాలు ఏర్పడ్డాయని దీంతో వాహనదారులు అటు వెళ్లే గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని తక్షణమే అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను కోరారు.

మాజీ ఎంపీపీ వినోద్ రాజును పరామర్శించిన నేతలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మాజీ ఎంపీపీ ఏజర్ల వినోద్ రాజును టీడీపీ నాయకులు పరామర్శించారు. రెండు రోజుల క్రితం వినోద్‌రాజు తన ఇంట్లో పడిపోవడంతో కాలుకు గాయం అయింది. ఈ విషయం తెలుసుకున్న మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టీడీపీ సీనియర్ నాయకులు ఎం.వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, కోరపాటి గోపాలం, జనసేన మండల అధ్యక్షుడు పప్పల శివ తదితరులు పరామర్శించారు.

స్వీపర్ నుండి ఆఫీసర్ వరకూ దసరా దందా...

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలో దసరా వసూళ్లకు హద్దే లేకుండా పోయిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. స్వీపర్ నుండి ఆఫీసర్ వరకు ఏ ప్రభుత్వ శాఖలో చూసినా దసరా మామూళ్ల వసూళ్ల సందడే సందడి. ప్రజలకు అత్యవసరమైన కరెంటు, గ్యాస్, చౌక ధరల దుకాణాల, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పంచాయతీ శాఖలు బహిరంగంగా దసరా వసూళ్లు దందా చేస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యుత్ శాఖ విషయానికి వస్తే మీటర్‌కు రూ.100 నుండి రూ.500లు ఆ పై మాటే. పారిశుద్ధ్య పని వారు, స్వీపర్లు దసరా మామూళ్ళు మాట ఎలా ఉన్నా, నిత్యావసరాలైన విద్యుత్, గ్యాస్, పోస్టల్ శాఖలు దసరా మామూళ్ళు కోసం ప్రజల్ని పట్టి పీడించేస్తున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దిగువ స్థాయి సిబ్బంది తెచ్చే దసరా మామూళ్లలో తృణమో, ఫణమో ముడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వ ఉద్యోగులు, కరంట్ లైన్ మెన్ లు, గ్యాస్ బాయ్‌లు ప్రజల నుండి విచ్చలవిడిగా ముక్కు పిండి మరీ వసూళ్లు చేస్తున్నారు.

చంద్రబాబు, లోకేష్ కృషితోనే పరిశ్రమలు ఏర్పాటు

విశాలాంధ్ర - అనకాపల్లి: రాష్ట్రంలో నాలుగు నెలల పాలనలో జగన్ రెడ్డి అతలాకుతలం చేసి పోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ గాడిలో పెడుతున్నారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రాన్ని గతంలో విడిచిపెట్టి పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి రప్పించడానికి చంద్రబాబు, లోకేష్ శక్తియుక్తులన్నీ వాడి వారిని తిరిగి రప్పించి పారిశ్రా మిక వేత్తలతో సమీక్ష సమావేశాలు పెట్టి వారి వారికి భరోసా కల్పించి 26 జిల్లాల్లో ఐదు సంవత్సరాలు కాలంలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించే విధంగా చంద్రబాబు చర్యల మూలంగా పారిశ్రామిక వేత్తలు నమ్మకంతో సుమారు 16 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి సుముఖం చూపించారని, జగన్ రెడ్డి నాడు 14 లక్షల కోట్లు అప్పులు తెచ్చిప్రజలకు తిప్పలు చూపించారని, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కేంద్రంలో ఉండడం వల్ల వారి సహకారంతో రాష్ట్రానికి నిధులు, పరిశ్రమలు రావడానికి సహకారం అందిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. మరోపక్క జగన్ రెడ్డి వారి పేటీఎం బ్యాచ్ నీలి మీడియా కూలి మీడియా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే మీరు ఉద్యోగాలు ఇచ్చే మహిళలకు రక్షణ ఉండదని బెదిరిస్తున్నారని, ఇటువంటి నీచి కెమిలీ కుత్తే నా కొడుకులను చట్టపరంగా గుర్తించి రాష్ట్ర ద్రోహులుగా కఠినమైన శిక్షలు బడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. అమరావతిలో డిసెంబర్ నుండి 150 సంస్థలు ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మాణాలు చేపట్టడానికి ముందుకు వచ్చారని అలాగే ప్రభుత్వ భవనాలు, 90 శాతం నిర్మాణాలు పూర్తయిన వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని పోలవరం మొదటి దశ పూర్తి చేయడానికి కేంద్రం12,500 కోట్లు మంజూరు చేశారని, ఇక అన్ని జిల్లాల్లో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని, ఆయా ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు కార్మికులకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని నాగ జగదీష్ అన్నారు. కూటమి ప్రభుత్వం రాగల నాలుగేళ్లు ఎనిమిది నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ఒక మంచి స్థానంలో నిలబెడుతుందనడంలో అతిశయోక్తి లేదని నాగ జగదీష్ అన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు: ప్రజలు బేజారు...!

విశాలాంధ్ర - గొలుగొండ: కాలువల్లో చెత్తాచెదారం తొలగించక పోవడంతో మురుగు నీరు అంతా వీధి రోడ్లపైన ప్రవహించడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఏఎల్ పురం ఎంపీటీసీ -2 రుత్తల శివరామకృష్ణ అన్నారు. మండలంలో మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారిలో చిన్నపాటి వర్షం కురిసినా కాలువల్లో చెత్త తొలగించక పోవడంతో రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుందన్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించక పోవడం శోచనీయమన్నారు. ప్రజా ప్రతినిధిగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీల్లో పూడికలు తొలగించి రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారని ఎంపీటీసీ రామకృష్ణ అన్నారు.

20న ప్రజా కవి "గద్దర్"కు గేయ నీరాజనాలు



విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రజాయుద్ధనౌక, ప్రజా కవి, గాయకుడు గద్దర్ అన్నకు నివాళులర్పిస్తూ ఈ నెల 20న ద్వారక నగర్ పౌర గ్రంథాలయంలో మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 వరకు "ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో" పేరున గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ తెలిపారు. బహుజన కళా మండలి నిర్వాహకులు చౌటుపల్లి శేషుతో కలిసి ప్రచార పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలియ జేశారు. గద్దర్ ప్రజా సాహిత్యం ఈ సమాజం ఉన్నంతకాలం సజీవంగా ఉంటుందని దేవిశ్రీ అన్నారు. గొప్ప పాటలు రాసిన చరిత్ర గద్దర్ నేపథ్యం అనేక కళాబృందాలు ద్వారా గద్దర్ గొప్పతనాన్ని, సాహిత్యాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో ముందున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ హాజరవుతారని తెలియజేశారు. గద్దర్ పాట వినని వారంటూ ఉండరని అటువంటి ప్రజా యుద్ధ నౌక గద్దర్నీ ఒకరోజు స్మరించుకునే కార్యక్రమానికి అందరూ రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేక కళా సంఘాలు, సంస్థలు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొం టారని పేర్కొన్నారు. ప్రజా కళా మండలి, ప్రజానాట్యమండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రజా ఉద్యమ అమర కళాకారుల వేదిక, జన చైతన్య మండలి, విశ్వజన కళా మండలి, ఉత్తరాంధ్ర సంగీత జానపద కళా పీఠం, పర్యావరణ కళామండలి, బహుజన కళా మండలి వివిధ సంస్థలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నడపబడుతుందని ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ తెలియజేశారు.

షిప్‌యార్డులో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - మల్కాపురం: పరిశ్రమల్లో ఒకటైన షిప్ యార్డ్‌లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. టిఎన్టియుసి అధ్యక్షులు, సెక్రటరీ, ఆఫీస్ బేరర్స్ దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్మికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిముక్కులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెడగంట్యాడ: పెడగంట్యాడ నెల్లిముక్కు గ్రామంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారు సింహ వాహనాన్ని అధిష్ఠించి ఆయుధాలను ధరించిన చండీ సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుందని, ఈ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుందని నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, దొడ్డి పెద్దలు, కమిటీ సభ్యులు ప్రజా నాయకులు పాల్గొన్నారు.

కరకవానిపాలెంలో అన్నసమారాధన

విశాలాంధ్ర - పెందుర్తి: మండలం గౌరపల్లి పంచాయతీ కరక వానిపాలెం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామ పెద్దలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించి భక్తులకు ప్రసాద వితరణ చేసారు. అంతకు ముందు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెందుర్తి ఎంపీపీ మధుపడ నాగమణి అంజి, పెందుర్తి వైస్ ఎంపీపీ చిరికి దేవుడు,

పెందుర్తి మండల పార్టీ అధ్యక్షులు గౌరపల్లి శ్రీను, గవరపాలెం సర్పంచ్ కోయిలాడ శ్రీను, వైసిపి నాయకులు చిరికి అవతారం, దారపు రెడ్డి పోతన్న, చిరికి అప్పారావు, కరక కృష్ణంరాజు, దారపు రెడ్డి సన్నీ బాబు, చిరికి సూర్యనారాయణ, దారపు రెడ్డి నాయుడు, పోతల కిషోర్, పోతల జగదీష్, ఎల్ అశోక్, బోకం శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో అన్నసమారాధన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 29వ వార్డు కలెక్టర్ ఆఫీసు దగ్గర శ్రీ రావి దుర్గా గణపతి సాయి షణ్ముఖ ప్రసన్నాంజనేయ ఆటోస్టాండ్ వారి ఆధ్వర్యంలో, ఆంథోనీ నగర్ ప్రాంత మహిళలు ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మన్యాల శ్రీనివాస్ దుర్గాదేవి అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్త కోటికి అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవిగా దర్శనం ఇస్తూ భక్తులందరికీ దర్శనమిస్తూ, శ్రీ అమ్మవారు భక్త జనులందరికీ ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ప్రసాదించి చల్లగా చూడాలని ఆకాంక్షించారు. అన్ని దానాలలో అన్నదానం చాలా గొప్పదని, శ్రేష్టమైనదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షులు డి.శేఖర్ పాల్గొన్నారు.

స్నేహితురాలికి చేదోడు

వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నక్కపల్లి: 2001 పదవ తరగతికి చెందిన విద్యార్థులు తన స్నేహితురాలు కష్టాల్లో ఉందని భావించి ఒకరికి ఒకరు సాయంగా కలిసి ఆమెకు 40 వేల రూపాయలు ఆర్థిక

సహాయాన్ని అందించారు. మండలంలో ఉపమాక గ్రామానికి చెందిన భార్గవికి రోడ్డుప్రమా దంలో బలమైన గాయం తగలడంతో కాకినాడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తన సొంత గ్రామానికి వచ్చిన భార్గవికి తన స్నేహితులు అండగా ఉంటూ ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పిక్కి కోదండ అప్పలరాజు తదితరులు మాట్లాడుతూ తన తోటి స్నేహితులకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్త సందీఫ్, గోవిందు, కరి రమేష్, పైడయ్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధిని అవతారంలో శ్రీ కనక దుర్గ మాత

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో శరన్న వరాత్రుల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం మహిషాసుర మర్ధిని అవతారంలో శ్రీ కనకదుర్గ దర్శనమిచ్చారు. శుక్రవారం వేకువజాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త విధానంలో పంచామృతములతో అభిషేకం, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు, సహస్ర ఫలాలతో అమ్మవారు అలంకరణలో మహిళలు, భక్తులచే పూజలు అనంతరం మహిషాసుర మర్ధిని హోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.శివ కుమార్ శర్మ తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాలు నుండి భక్తులు ఇక్కడకు విచ్చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకుని, దుర్గాదేవిని దర్శించుకోవడం, భవాని దీక్షలు చేపట్టడం ఇక్కడి ప్రజలు నమ్మకం. దుర్గ దేవి దర్శనంకు వచ్చేడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ కమిటీ తెలియజేసారు. చుట్టుపక్కల దాముునా పల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలు విరివిగా నెలకొల్పి, దీక్షాపరులైన భవాని భక్తులచే శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.